క్లుప్తంగా

సచివాలయం తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న తహసీల్దార్ మురళి

కొండపి (సింగరాయకొండ): ప్రభుత్వ సేవలను ప్రజలకు నిస్వార్థంగా సచివాలయ సిబ్బంది అందించాలని తహసీల్దార్ మురళి అన్నారు. కొండపి మండలం పెరిదేపిలోని సచివాలయాన్ని శుక్రవారం తనిఖీ చేశారు. కార్యాలయంలోని పలు రికార్డులు ఆయన పరిశీలించారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ నేడు

కందుకూరు రూరల్: సెప్టంబర్ 1వ తేదీ ఆదివారం కావడంతో ఈ నెల 31వ తేదీనే పింఛన్లు పంపిణీ చేయన్నుట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ వెంకటేశ్వరరావు తెలిపారు. అధికారులు ఇంటికి వచ్చి పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. శనివారం పింఛన్‌దారులంతా అందుబాటులో ఉండి పింఛన్లు తీసుకోవాలన్నారు. ఎవరైనా శనివారం అందుబాటులో లేకపోతే సోమవారం పింఛన్ తీసుకోవాలని చెప్పారు. పింఛన్‌దారులు ఈ మార్పు గమనించి అధికారులకు సహకరించాలని కోరారు.

వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యం



కేజీబీవీలో మాట్లాడుతున్న మెడికల్ అధికారి

హనుమంతునిపాడు: వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులు దూరం అవుతాయని మెడికల్ అధికారి దార్ల సందీప్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను పరిశీలించారు. ముందుగా వంటశాల, స్నానపు గదులు, విద్యార్థుల వసతి గదులు, తాగు నీటి ట్యాంకులు, పరిసరాలు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీజనల్ జ్వరాలు, మలేరియా, టైఫాయిడ్, డెంగీ వంటి వ్యాధులు సోకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆరోగ్య సిబ్బంది, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

వార్డు సభ్యుడి రాజీనామా

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని అగ్రహారం గ్రామ పంచాయతీ 8వ వార్డు సభ్యుడు వేంపాటి కాశయ్య శుక్రవారం వార్డు సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈసందర్భంగా రాజీనామాను ఎంపీడీఓ సీహెచ్ రామచంద్రరావు, ఈఓపీఆర్డీ కె.సుందరరామయ్యకు అందజేశారు.

మెనూలో నాణ్యత ఉండాలి



మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న ఎంపీడీఓ

హనుమంతునిపాడు: పాఠశాలల్లో నిర్వహించే మధ్యాహ్న భోజన పథకంలో ప్రభుత్వం అందిస్తున్న మెనూలో నాణ్యత లోపించకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ. కె.లలిత కుకింగ్ ఏజెన్సీలకు సూచించారు. శుక్రవారం హనుమంతునిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న మెనూ తప్పకుండా అమలు చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి మధ్యాహ్న భోజనం పాఠశాలలో తినాలన్నారు. మెనూ సక్రమంగా అమలు జరిగేలా చూడాలని హెచ్‌ఎం బి.సుబ్బారావుకు సూచించారు.

బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్



తహసీల్దార్ ఆంజనేయులుకు అభినందనలు తెలుపుతున్న సిబ్బంది

టంగుటూరు: మండల నూతన తహసీల్దార్‌గా ఆంజనేయులు శుక్రవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఒంగోలు జాయింట్ కలెక్టర్ సీసీగా విధులు నిర్వహిస్తున్న ఆయన సాధారణ బదిలీల్లో భాగంగా టంగుటూరు తహసీల్దార్‌గా నియమితులయ్యారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ కుటుంబరావు సొంత జిల్లా పల్నాడుకు బదిలీపై వెళ్లారు. నూతన తహసీల్దార్‌ను కార్యాలయ సిబ్బందితోపాటు మండలంలోని వీఆర్వోలు, వీఆర్ఏలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా వన మహోత్సవం

కనిగిరి రూరల్: వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పలు చోట్ల జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఎంపీడీఓ హనుమంతరావు, ఫారెస్ట్ అధికారి రామిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి, మాజీ సర్పంచ్ వీవీఆర్ మనోహర్, తమ్మినేని శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలతో పర్యావరణ రక్ష



హెచ్‌ఎంపాడులో మొక్కలు నాటుతున్న ఎంపీడీఓ లలిత



ఉలవపాడులో వన మహోత్సవం



సీఎస్‌పురంలో మొక్కలు నాటుతున్న అధికారులు, నాయకులు



పొన్నలూరులో మొక్క నాటుతున్న ఎంపీడీఓ కల్పన



వెలిగండ్లలో మొక్కలు నాటుతున్న జెడ్పీటీసీ సభ్యులు గుంటక తిరుపతిరెడ్డి

సీఎస్‌పురం (పామూరు): మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించాలని ఎంపీడీఓ సీహెచ్ రామచంద్రరావు, ఎఫ్ఎస్ఓ జె.వెంకటేశ్వర్లు అన్నారు. అటవీశాఖ ఆధ్వర్యంలో సర్పంచ్ శ్రీరామ పద్మావతి అధ్యక్షతన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక కేజీబీవీ, తహసీల్దార్ కార్యాలయం వద్ద మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఏడాదికి ఒక్క మొక్కయినా నాటి దానిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. ఎంఈఓలు జె.ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి, ఈఓపీఆర్డీ కె.సుందరరామయ్య, కేజీబీవీ ఎస్ఓ షేక్ రేష్మ, ఎంపీటీసీ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, మన్నేపల్లి శ్రీను, బొప్పూరి రమేష్, యస్‌సీ మాలకొండయ్య, ఉపసర్పంచ్ వెంకటనరసయ్య, బత్తుల వెంకటాద్రి, చావా చంద్రశేఖర్, అటవీశాఖ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఉలవపాడు: వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా స్థానిక ఉన్నత పాఠశాలలో అధికారులు మొక్కలు నాటారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో ఈ మొక్కలను నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని పెంచాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. నీరుపోసే బాధ్యత తీసుకోవాలని తెలియచేశారు. ఎంఈఓ శివనాగేశ్వరరావు, అటవీ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొక్కలు నాటడం సామాజిక బాధ్యత

పొన్నలూరు: గ్రామాల్లో మొక్కలు నాటి పెంచడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని ఎంపీడీఓ కల్పన అన్నారు. వనం–మనం కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో శుక్రవారం మొక్కలు నాటారు. ఆమె మాట్లాడుతూ జీవకోటి మనుగడకు మొక్కలే జీవనాధారమన్నారు. ఏపీఓ మాచర్ల, అనుమోలు సాంబయ్య, మండవ ప్రసాద్ పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

హనుమంతునిపాడు: మొక్కల సంరక్షణ అందరి బాధ్యతని ఎంపీడీఓ కె .లలిత అన్నారు. శుక్రవారం వనం– మనం కార్యక్రమంలో భాగంగా హనుమంతునిపాడు, చిన్నముప్పళ్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ చెట్లు లేనిదే మానవ జీవితంలో మనుగడ లేదన్నారు. ప్రతి విద్యార్థి పాఠశాలల్లో ఒకొక్కక్క మొక్కను నాటి వారు నాటిన మొక్క సంరక్షణ బాధ్యత తీసుకుని మొక్కలు పెంచాలని కోరారు. వృ క్ష సంపదే ప్రాణ కోటికి జీవనాధారం అన్నారు. చెట్లు నరకడం మాని ప్రతి ఒక్కరూ చెట్లను పెంచాలని కోరారు. హెచ్‌ఎం.బి సుబ్బారావు, కె.రామోహనరావు, ఉపాధ్యాయులు, ఉపాధి శాఖ టీఏ రజిని పాల్గొన్నారు.

వెలిగండ్ల: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జెడ్పీటీసీ సభ్యులు గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. వనం–మనం కార్యక్రమంలో భాగంగా వెలిగండ్ల గ్రామ సచివాలయం ఆవరణలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గుంటక తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నిధులతో మొక్కలు పెంచే కార్యక్రమాన్ని చేపట్టారని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీడీఓ రామచంద్రయ్య, వెలిగండ్ల సర్పంచ్ టి. సురేష్‌బాబు, ఏపీఓ శ్రీనివాసనాయక్, ఎంపీటీసీ సభ్యులు చిలకల వెంకటేశ్వర్‌రెడ్డి, టీడీపీ నాయకులు నంబూరి భద్రి, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, ఇంద్రభూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదికన మరమ్మతులు



పైప్‌లైన్ మరమ్మతుల పనులను పర్యవేక్షిస్తున్న ఏఈ, నాయకులు

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని కోవిలంపాడువద్ద జాతీయ రహదారి 167బి పనుల సందర్భంగా దెబ్బతిన్న పైప్‌లైన్‌కు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేస్తున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ఏఈ రమేష్, సర్పంచ్ షేక్ ఖాదర్‌బీబుజ్జి శుక్రవారం తెలిపారు. జాతీయ రహదారి, రోడ్డుపక్కల డ్రైనేజ్ కాల్వల నిర్మాణ సమయంలో కొన్ని ప్రాంతాల్లో పైప్‌లైన్ దెబ్బతిని నీటి సరఫరాకు అంతరాయం కలిగిందన్నారు. రోడ్డు పనులు పూర్తవుతున్న తరుణంలో పైప్‌లైన్ మరమ్మతులను పూర్తిచేసి కోవిలంపాడు, మిట్టపాలెం గ్రామాల్లో నీటి సరఫరాకు అంతరాయం లేకుండా చేస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్ సీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ బుజ్జి, నాయకులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో దద్దాల



వధూవరులను ఆశీర్వదిస్తున్న దద్దాల



వివాహ వేడుకల్లో దద్దాల నారాయణ

హనుమంతునిపాడు: మండల పరిధి వేములపాడు గ్రామంలో శుక్రవారం జరిగిన వేశపోగు వారి వివాహ వేడుకలో కనిగిరి నియోజక వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. శుక్రవారం వేములపాడు గ్రామం ఎస్సీ కాలనీలో జరిగిన భూతపాటి దేవయ్య, సుజాత కుమారుడు ఏసుబాబు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నాయకులు యక్కంటి శ్రీనివాసుల రెడ్డి, డాక్టర్ సిలారిబాష, సానికొమ్ము మధుసూదన్ రెడ్డి, మహమ్మందాపురం సర్పంచ్ పల్లపోలు శ్రీనివాసులరెడ్డి, చెక్కా రామక్రిష్ణ, ఆకుతోట ప్రతాప్, గుంటక రమణారెడ్డి, కటికల రత్నం, గుంటక పెద్దన్న, కెనడీ కమల్, దేవయ్య, వెలుగొండయ్య, జి.ఆదినారాయణ రెడ్డి, వెలిగండ్ల సర్పంచ్ తాతపుడి సురేష్‌బాబు, మాజీ సర్పంచ్ గొబ్బిళ్ల శ్రీను, తాతపుడి నాని పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ జిల్లా నాయకుడు, ఏఎంసీ మాజీ డైరక్టర్ బాదం సత్యన్నారాయణ, లీలారాణి కుమారుడు కృష్ణ చైతన్య, విజయ వైష్ణవి వివాహ రిసెప్షన్ వేడుకలు శుక్రవారం రాత్రి స్థానిక పవిత్ర కళ్యాణ మండపంలో జరిగాయి. వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, పీడీసీసీబీ మాజీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి (బన్నీ), జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా, కటికల వెంకట రత్నం, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, పి. అరుణోధర్, శ్రీనివాసుల నాయుడు పాల్గొన్నారు.

అన్య పదార్థాలు లేకుండా చూసుకోండి



వేలం నిర్వహిస్తున్న వేలం నిర్వహణ అధికారి సునీల్ కుమార్



వేలం నిర్వహిస్తున్న శ్రీనివాసరావు

కొండపి (సింగరాయకొండ): పొగాకు గ్రేడింగ్ సమయంలో అన్య పదార్థాలు లేకుండా చూసుకోవాలని వేలం నిర్వహణ అధికారి జి. సునీల్ కుమార్ అన్నారు. స్థానిక పొగాకు వేలం కేంద్రంలో శుక్రవారం రైతులకు సలహాలు సూచనలు చేశారు. అనంతరం నిర్వహించిన వేలలో చౌటపాలెం, దాదానాయుడుపాలెం, పోలిరెడ్డిపాలెం, రామాయపాలెం, దాసరెడ్డిపాలెం, కొండపి గ్రామాలకు చెందిన రైతులు 1044 బేళ్లను వేలానికి తీసుకొని వచ్చారు. 877 బేళ్లు కొనుగోలయ్యాయి. వ్యాపారులు వివిధ కారణాలతో 167 బేళ్లను తిరస్కరించారు. పొగాకు గరిష్ట ధర కేజీ రూ. 358, కనిష్ట ధర రూ. 194, సరాసరి ధర 310.32 వేలంలో 15 మంది వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు.

పొగాకు బేళ్లు 150 కేజీలు మించరాదు

టంగుటూరు: పొగాకు బేళ్లు 150 కేజీలకు మించకుండా, అలాగే అన్యపదార్థాలు లేకుండా వేలానికి తీసుకురావాలని నిర్వహణాధికారి సూచించారు. స్థానిక వేలం కేంద్రానికి శుక్రువారం చిరికూరపాడు, పంగులూరివారిపాలెం గ్రామాల రైతులు 1006 బేళ్లు తీసుకురాగా వాటిలో 908 కొనుగోలయ్యాయి. వ్యాపారులు 98 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.358, కనిష్ట ధర రూ.195, సరాసరి ధర రూ.324.92 పలికింది. వేలంలో మొత్తం 45 మంది వ్యాపారులు పాల్గొన్నారని నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

తుఫాన్ షెల్టర్ పరిశీలన



తుఫాను షెల్టర్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్ రవి

సింగరాయకొండ: తుఫాను హెచ్చరికల నేపథ్యంలో శుక్రవారం తహసీల్దార్ టి. రవి ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. మండలంలోని తీరప్రాంత గ్రామాలైన పాకల, ఊళ్లపాలెం గ్రామాల్లోని తుఫాను షెల్టర్లను పరిశీలించి.. మత్స్యకారులతో మాట్లాడారు. ఆర్ఐ ప్రవీణ్, వీఆర్ఓలు పాల్గొన్నారు.

శతజయంతి ఉత్సవాలు జయప్రదం చేయండి



మాట్లాడుతున్న దామా అంకయ్య

కందుకూరు: సీపీఐ ఆవర్భవించి వంద సంవత్సరాలు పూర్తికావస్తున్న నేపథ్యంలో శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి దామా అంకయ్య అన్నారు. శుక్రవారం స్థానిక కోటారెడ్డిభవన్‌లో మాట్లాడారు. 1వ తేదీ నుంచి 6వ తేదీలోపు సమస్యలపై నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు సూచించారు. పి. మాలకొండయ్య, బూసి సురేష్‌బాబు, రమణయ్య, వై. ఆనందమోహన్, ఎస్‌కే హుస్సేన్, కొండయ్య, దుర్గాప్రసాద్, కోటేశ్వరరావు, బాలబ్రహ్మచారి, నరసయ్య, మాధవ, జె. రమణయ్య, యు. మాధవరావు పాల్గొన్నారు.

కృష్ణమోహన్ సేవలు స్ఫూర్తిదాయకం



కృష్ణమోహన్ దంపతులను సన్మానిస్తున్న ఎంఈఓలు, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, నాయకులు

పామూరు: ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని వృత్తినే దైవంగా భావించి అంకితభావంతో పనిచేసి ఎంతో మంది విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దిన వ్యక్తి పరాంకుశం వెంకట కృష్ణమోహన్ అని ఎంఈఓ జి.కరుణకుమారి, వెలిగండ్ల ఎంఈఓ దేవిరెడ్డి రామిరెడ్డి అన్నారు. మండలంలోని లక్ష్మీనరసాపురంలో బయాలజీ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ శనివారం ఉద్యోగ విర మణ చేయనున్న కృష్ణమోహన్‌కు శుక్రవారం పాఠశాలలో హెచ్‌ఎం సయ్యద్ ఇసాక్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ అంకితభావంతో విధులు నిర్వహించి సహచర ఉపాధ్యాయుల, విద్యార్థుల మన్ననలు పొందిన వ్యక్తి కృష్ణమోహన్ అని కొనియాడారు. వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి, ఎంపీటీసీలు బొల్లా నరసింహారావు, రెక్కల అనితారెడ్డి, నాయకులు అంబటి కొండారెడ్డి, యం.హుస్సేన్‌రావు యాదవ్, అడుసుమల్లి ప్రభాకర్‌చౌదరి, పువ్వాడి రామారావు, పాములపాటి మాధవప్రసాద్, గల్లా చన్నయ్య, యం. శ్రీనివాసరాజు, షేక్ నాయబ్‌రసూల్, యస్. బ్రహ్మానందం, పేట తిరుపతిరెడ్డి, ఖాదర్‌వలి, మహంకాళి నరసింహారావు, బి.వెంగళరెడ్డి, బి.శ్రీనివాసరాజు, యం.ముసలయ్య, యం.హరనాథరెడ్డి పాల్గొన్నారు.

విచక్షణా రహితంగా పురుగు మందులు వాడొద్దు



రైతులకు కరపత్రాలు అందజేస్తున్న వ్యవసాయాధికారి శేషమ్మ

● జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి శేషమ్మ

మద్దిపాడు: రైతులు విచక్షణా రహితంగా పురుగు మందులు వాడితే ఉపయోగాలకంటే అనర్థాలే అధికమని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి శేషమ్మ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కూచిపూడి, అంకేపల్లిలో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆత్మ ఫార్మర్ ఓరియంటెడ్ యాక్టివిటీ కింద ప్రకృతి వ్యవసాయం, భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు. ఎరువులు, పురుగు మందులు విచక్షణా రహితంగా వాడటం వల్ల నేల, గాలి, నీటి కాలుష్యం జరుగుతుందని, సాగు ఖర్చు పెరిగి రైతులకు నికర ఆదాయం తగ్గుతుందన్నారు. సేంద్రియ ఎరువులు, జీవన ఎరువులు, జీవ శిలీంద్ర నాశినులు, వేప కషాయం లేదా వేప నూనె లాంటి ప్రకృతి వనరులు వినియోగించడంతోపాటు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి ఎ.శైలజ మట్టి నమూనా తీసే విధానం, మట్టి పరీక్ష ఫలితాలను అనుసరించి ఎరువుల వాడకం, సమస్యాత్మక భూముల యజమాన్యం గురించి వివరించారు. అనంతరం ఎరువుల వినియోగం గురించి తెలుగులో ప్రచురించిన కరపత్రాలను రైతులకు అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి సీహెచ్ వెంకటేష్, వీఏఏలు ఈర్ల చినబాబు, బురూరి మణి కృష్ణ, రైతులు పాల్గొన్నారు.

సీపీఎస్ వ్యతిరేక నిరసన రేపు

సీఎస్‌పురం (పామూరు): సీపీఎస్‌ను వ్యతిరేకిస్తూ కనిగిరి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆదివారం ఉదయం 10 నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్.నాయబ్‌రసూల్ సీఎస్‌పురం మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు తోట శ్రీనివాసులు, జె.ఎస్.ఆనంద్ బాబు, శుక్రవారం తెలిపారు. ఉద్యోగుల నుంచి నెలవారీ చందా వసూలు చేయని పాత పెన్షన్ విధానమే తమ లక్ష్యమనిన్నారు. ప్రభుత్వం తక్షణం సీపీఎస్ విధానాన్ని ఉపసంహరించుకుని పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

ఆరు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లు



పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఇసుక ట్రాక్టర్లు

పొన్నలూరు: మండలంలోని విప్పగుంట సమీపంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు గురువారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. రెండు ఇసుక ట్రాక్టర్లకు రూ.10 వేల చొప్పున జరిమానా విధించినట్లు ఎస్సై గిరిబాబు తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

లింగసముద్రం: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై ఎస్‌కే మహమ్మద్ సుభాని చెప్పారు. శుక్రవారం తెల్లవారుజామున మండలంలోని అన్నెబోయినపల్లె వద్ద ఉన్న మన్నేరు వాగు నుంచి ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో వెళ్లి అన్నెబోయినపల్లె గ్రామ శివారుల్లో ఇసుక లోడుతో వెళుతున్న ఇసుక ట్రాక్టర్లపై దాడి చేసి పట్టుకున్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌కు తరలించి డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

గుడ్లూరు (కందుకూరు రూరల్): స్థానిక శివాలయం సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను గుడ్లూరు ఎస్సై లక్ష్మణరావు స్వాధీనం చేసుకున్నారు. గుడ్లూరుకు చెందిన ఒక ట్రాక్టర్, రాళ్లపాడుకు చెందిన ఒక ట్రాక్టర్లగా గుర్తించి డ్రైవర్లపై కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు.

● ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



వల్లూరమ్మ ఆలయంలో వరలక్ష్మీ వ్రతంలో అమ్మవారు



వ్రతంలో పాల్గొన్న మహిళలు

టంగుటూరు: జిల్లాలోని ప్రసిద్ధి గాంచిన వల్లూరమ్మ ఆలయంలో శ్రావణ శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. 1400 మంది మహిళలు కుంకుమ, విశిష్ట పూజలు చేశారు. 2 వేల మంది భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈఓ బి. రమేష్ ఏర్పాట్లు చేశారు.

• • • • • • • • •

కనిగిరి రూరల్: శ్రావణ మాసం నాలుగో శుక్రవారం సందర్భంగా వివిధ ఆలయాల్లో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు జరిగాయి. స్థానిక షిరిడీ సాయిబాబా దేవస్థానంలో శ్రీ లక్ష్మీ దేవి అమ్మవారికి సామూహిక కుంకుమ పూజలు, పంచామృత అభిషేకాలు, శ్రీ లక్ష్మీ సహస్ర నామార్చన, విశిష్ట పూజా కార్యక్రమాలు జరిగాయి.

వైభవంగా వరలక్ష్మీ వ్రతం



ప్రత్యేకాలంకరణలో అమ్మవారు

కందుకూరు: శ్రావణ మాసం చివరి శుక్రవారం అంకమ్మతల్లి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను వైభవంగా నిర్వహించారు. సాయంత్రం వైభవంగా పల్లకీ సేవ నిర్వహించారు.



సామూహిక వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలు